# బీఆర్ఎస్‌తోనే ప్రజలకు భరోసా

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి


బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, అక్టోబర్ 28: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు భరోసా కలుగుతుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. శనివారం పరిగి పట్టణంలోని 12వ వార్డులో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అండగా నిలిచిందని, ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూర్చిందని చెప్పారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయంతో సీఎం కేసీఆర్ భరోసా కల్పించారన్నారు. ఇబ్బందులలో ఉన్న వ్యవసాయరంగాన్ని పండుగలా మార్చేందుకు పెట్టుబడి సహాయంగా ఎకరాకు సంవత్సరానికి రూ.10వేలు అందించడంతోపాటు మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 16 వేలకు పెంచుతామని సీఎం కేసీఆర్ చెప్పారన్నారు. వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, ఇతరులకు రూ.200 నుంచి పింఛన్‌ను రూ.2016కు పెంచారని, దివ్యాంగులకు రూ.4016కు పెంచిన సీఎం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. 24గంటలు వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చారని చెప్పారు. ఆడబిడ్డలకు నీటి కష్టాలు దూరం చేస్తూ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. వంటగ్యాస్ సిలిండర్‌ను రూ.400లకే ఇస్తామని మ్యానిఫెస్టోలో పొందుపరిచారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో చెప్పిన ప్రతి హామీ నెరవేర్చారని, ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలు సైతం పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు లో సైతం ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, ఎంపీపీ కరణం అరవిందరావు, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాం సుందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, జడ్పీ మాజీ కో–ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ, సయ్యద్‌పల్లి సర్పంచ్ వెంకట్ రామకృష్ణారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, కౌన్సిలర్లు మునీర్, వేముల కిరణ్, ఎదిరె కృష్ణ, వెంకటేశ్, వారాల రవీంద్ర, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సతీమణి ఇంటింటి ప్రచారం

ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పరిగి ఎమ్మెల్యేగా మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన సతీమణి కొప్పుల ప్రతిమారెడ్డి కోరారు. శనివారం పరిగి పట్టణంలోని 13, 14 వార్డులలో ప్రతిమారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత అయిదేళ్లలో పరిగి అభివృద్ధికి మహేశ్‌రెడ్డి కృషి చేశారని వివరించారు. సుమారు రూ.40కోట్లు పరిగి పట్టణాభివృద్ధికి మంజూరు చేయించడంతోపాటు పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు. మరోసారి గెలిపిస్తే పరిగిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాహెర్‌అలీ, అన్వర్‌హుస్సేన్, మేదరి శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, అనూష, నాయకులు పాల్గొన్నారు.


కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ప్రతిమారెడ్డి

# కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు

## కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి


గుండుమాల్‌లో మట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, అక్టోబర్ 28 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేదర్ రెడ్డి అన్నారు. శనివారం గుండుమాల్ మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు. రేవంత్ రెడ్డి సంగతి ప్రజలందరికీ తెలుసు తొమ్మి దేండ్లు ఎమ్మెల్యేగా ఉండి తొమ్మిదిసార్లు కూడా గ్రామాల్లో పర్యటించలేదన్నారు. 2018లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా అన్ని చెప్పిండు కదా... మళ్లీ ఏ మొఖం పెట్టుకొని కొడంగల్‌లో పోటీ చేసేందుకు వస్తున్నాడన్నాడు. తాను మాత్రం అలా చెప్పి ఉంటే మళ్లీ పోటీ చేసేవాడిని కాదన్నారు. కాంగ్రెస్ నాయకులను పంపించి మాజీ సర్పంచ్‌లు, సర్పంచ్‌లకు లక్షల రూపాయలు ఇచ్చి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్నారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే 2–3 గంటల కరెంటే వస్తదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ది చెప్పాలన్నారు.

# బీఆర్ఎస్ పాలనలోనే కోస్గి అభివృద్ధి

## మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష


15వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష

కోస్గి, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే కోస్గి అభివృద్ధి చెందిందని మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 15వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహంచి కాలనీ వాసులతో మాట్లాడారు. కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కృషితో కోస్గి మున్సిపల్‌కు రూ.80కోట్ల నిధులు విడుదలైనట్లు గుర్తు చేశారు. వచ్చే నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి నరేందర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు రాజేష్ నాయకులు నట్‌రాజ్, మంగళి బాలు, కుమ్మరి అంజిలయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ


శ్రీరామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

కులకచర్ల, అక్టోబర్ 28 : కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు శివనామస్మరణతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమికి రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నర్సింహారెడ్డి తెలిపారు. వచ్చే కార్తీక పౌర్ణమికి గిరిప్రదక్షిణ సాయంత్రం 4.30లకు నిర్వహించనున్నట్లు, కార్తీక దీపారాధన చేయనున్నట్లు తెలిపారు.

# 108లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కులకచర్ల, అక్టోబర్ 28 : 108లో పనిచేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ వసంత్, జిల్లా కోఆర్డినేటర్ విఘ్నేశ్వర్ తెలిపారు. 108లో ఈఎఆర్ఐ, హెచ్ఈఆర్ఎస్ఎఫ్ నందు పైలెట్, ఈఎంటీగా పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు విద్యార్హత, అర్హతకు సంబంధించిన ఒక సెట్ జిరాక్స్ కాపీతో జిల్లా ప్రభుత్వ వైద్యశాల తాండూరు 108 కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని అన్నారు. జీఎస్ఎంఎ, ఎస్ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీలో ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. పైలెట్ కోసం పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు బ్యాడ్జ్ లైసెన్స్ ఉండాలని, ఇతర సమాచారం కోసం 7337324331నంబర్‌ను సంప్రదించాలని అన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి



కొడంగల్, అక్టోబర్ 27: మండలంలోని ఖాజాఅహ్మద్‌పల్లి గ్రామంలోని బోయ కుటుంబీకులు శుక్రవారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడి జీవిత చరిత్రను రామాయణం గ్రంథంతో చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి అని పేర్కొన్నారు. ముందుగా గ్రామంలో వాల్మీకి చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాములు, గోపాల్, అనంతప్ప, హన్మప్ప, పకీరప్ప, కృష్ణప్ప, వెంకటప్ప, ఈశ్వరప్ప, ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్పీ నియామకానికి దరఖాస్తు చేసుకోవాలి

దోమ, అక్టోబర్ 28: మండల పరిధిలోని ఖమ్మంనాచారం గ్రామంలో ఎస్బీఐ ఆధ్వర్యంలో నియమించే కస్టమర్ సర్వీస్ ప్రొవైడర్ (సీఎస్పీ ) నియామకానికి సోమవారం సాయంత్రం 5 గంటల లోపు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆ గ్రామ మహిళా సంఘాలలో సభ్యులైన ఇంటర్ విద్యార్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న 18 సంవత్సరాలు నిండిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు ఆధార్‌కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్‌తో పాటు మహిళా సమాఖ్యలో సమర్పించాలని ఆమె కోరారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కులకచర్ల, అక్టోబర్ 28 : చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన జోగు ఎల్లయ్య మృతి చెందడంతో పంచాయతీ రాజ్‌చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్ రూ. ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల మండల ఉపాధ్యక్షుడు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్, కొత్తపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీను, అంబేద్కర్ సంఘాల మండల సలహాదారులు మొగిలి గిద్ద ప్రసాద్, మందిపల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరేశ్ సాయి, జోగు కృష్ణయ్య, పెంటల నర్సింహులు, ఆంజనేయులు, రాంచందర్, కేశవులు, లక్ష్మయ్య, శేఖర్ పాల్గొన్నారు.

# మహేశ్‌రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి


చన్గోముల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సోదరి అర్చనారెడ్డి

పూడూరు, అక్టోబర్ 28 : పరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న మహేశ్‌రెడ్డిని గెలిపిస్తే గ్రామాల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని ఆయన సోదరి అర్చనారెడ్డి పేర్కొన్నారు. శనివారం పూడూరు మండలం చన్గోముల్ గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించింది. గ్రామంలోని మహిళలతో కలిసి ఆడిపాడారు. మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రతి కుటుంబానికి రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ అందజేశారని తెలిపారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వృద్ధు లకు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్ పెంచనున్నట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసి ఎంతోమంది బీఆర్ఎస్ పార్టీ చేరుతున్నట్లు తెలిపారు. వీరితో పాటు పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ మల్లిక, ఎంపీటీసీ శ్యామలమాణిక్యరెడ్డి పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్, ప్రభాకర్‌గుప్తా, రహీస్‌ఖాన్, గౌస్, నషీఫ్, జంగయ్య, శ్రీను. మహేశ్, మహేందర్‌గౌడ్, కె.రాజు, ఎం.పుణేష్ ఉన్నారు.